ప్రజాశక్తి

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



రోడ్డుపై బైఠాయించిన షర్మిల, మద్దతుగా పాల్గొన్న సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ

వార్త మెయిన్‌లో

మెగా డిఎస్‌సి కోసం చలో సెక్రటేరియట్ ఉద్రిక్తం





విజయవాడ, మచిలీపట్నం నుండి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

పది, ఇంటర్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

- కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ.. పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, ఇంటర్మీడియెట్ విద్య కమిషనర్ సౌరభ్ గౌర్ తదితరులతో కలిసి గురువారం అమరావతి నుంచి పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తదితరాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ, మచిలీపట్నం నుండి ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 40,082 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 35,494 మంది హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే పదో తరగతి పరీక్షలకు 33,007 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఈసమావేశంలో (మిగతా 6లో)

సిపిఎం జన శంఖారావం ప్రారంభం

- ఉత్సాహంగా సాగిన పాదయాత్ర
- పలు సెంటర్లలో ఘన స్వాగతం





ప్రకాష్‌నగర్ సెంటర్లో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు (పైన); హర్యానాలో పోలీసు తూటాలకు బలైన యువ రైతు శుభకరణ్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు, డివి.కృష్ణ, డి.కాశీనాథ్, జి.కోటేశ్వరరావు తదితరులు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో గురువారం 'సిపిఎం జన శంఖారావం' పాదయాత్ర అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. ఈ పాదయాత్రను పాయకాపురం ప్రకాష్‌నగర్ సెంటరులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభించారు. వారం రోజులపాటు సాగే ఈ పాదయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా ముందుగా ఆయన హర్యానాలో పోలీసుల రబ్బరు తూటాలకు బలైన యువ రైతు శుభకరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాలిలోకి బెలూన్లను ఎగురవేసి సిపిఎం జన శంఖారావాన్ని ప్రారంభించారు. ఈనెల 27వ తేదీ వరకు సాగే పాదయాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు నేతృత్వం వహిస్తున్నారు. 61, 62, 63, 64 డివిజన్లో ఉత్సాహంగా సాగింది. పలుచోట్ల ప్రజలు పూలవర్షం కురిపించారు. పూలదండలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నగరాభివృద్ధి కమ్యూనిస్టులతో సాధ్యమన్నారు. వామపక్షాల హయాంలో నగరంలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించారు. గతంలోనూ, ఇప్పుడు ఎన్నికైన వైసిపి, టిడిపి ప్రజా ప్రతినిధులు తాము ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేక వాలంటీర్లకు తాయిలాలు పంపిణీ చేసుకుంటూ ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తాము ప్రజలనే నమ్ముకున్నామన్నారు. ఈ సందర్భంగా 62వ డివిజన్ ఖాళీ స్థలం మందుబాబులకు, గంజాయి బ్లేడు బ్యాచ్‌లకు అడ్డాగా మారిందని స్థానిక మహిళలు బాబూరావు దృష్టికి తీసుకొచ్చారు. పలుచోట్ల ప్రజలు ఆయనకు వినతిపత్రాలు సమర్పించారు.

నేడు యాత్ర జరిగే డివిజన్లు

శుక్రవారం ఉదయం 29, 31 డివిజన్లు,
సాయంత్రం 36, 33 డివిజన్లు

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ఎసిబి వలలో శానిటరీ ఇన్‌స్పెక్టర్

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారుల వలలో పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిక్కుకున్నారు. అవనిగడ్డ గ్రామపంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ గురువారం ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. అవనిగడ్డ – కోడూరు రోడ్‌లోని పెట్రోల్ బంకు సమీపంలో ఆకుల సాయి కష్ణ అనే వ్యక్తి తోపుడు బండిపై హోటల్ (మిగతా 6లో)



ఉమాకు మైలవరం సీటు లేనట్లేనా?





వసంత నాగేశ్వరరావు, దేవినేని ఉమా

ప్రజాశక్తి - మైలవరం : మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ఈసారి టిడిపి మైలవరం టికెట్ కేటాయింపుపై ఇంకా తర్జనభజనలు సాగుతూనే ఉన్నాయి. ఆయనకు ఈసారి సీటు లేదని ప్రచారం జరుగుతోంది. నందిగామలో రెండుసార్లు గెలిచిన ఆయన...ఆ తర్వాత ఆ నియోజకవర్గం ఎస్‌సి రిజర్వుడ్ కావడంతో మైలవరం నుండి పోటీచేశారు. 2009, 2014 ఎన్నికల్లో గెలుపొందారు. గత టిడిపి ప్రభుత్వంలో జల వనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో నందిగామకే చెందిన వైసిపి నుండి పోటీ చేసిన వసంత కష్ణ ప్రసాద్ చేతిలో ఓటమి చెందారు. ప్రతిపక్ష నాయకుడిగా సీఎం జగన్, మాజీ మంత్రి కొడాలి నాని, స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్‌పై ప్రతినిత్యం మాటల తూటాలతో ఉమా విరుచుకుపడేవారు. అయితే ప్రస్తుతం ఆయనకు మైలవరం సీటు విషయంలో అధిష్టానం నుంచి స్పష్టత లేకపోవడంతో డైలమాలో ఉన్నారు. ఈసీటు కోసం ఒకవైపున టిడిపి తరపున గొల్లపూడికి చెందిన బొమ్మ సాని సుబ్బారావు, విజయవాడకు చెందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకట సత్యనారాయణ ప్రసాద్ (అన్నా) పోటీపడుతున్నారు. ఉమాకు పోటీగా మైలవరంలోనే గన్నెప్రసాద్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. మైలవరం టికెట్ విషయంలో ఈ ముగ్గురు మధ్య మూడుముక్కలాటగా సాగుతోంది. మరోవైపు మైలవరం సిట్టింగ్ ఎంఎల్‌ఎ వసంత కష్ణ ప్రసాద్ పేరు కూడా టిడిపి తరపున వినిపిస్తోంది. వసంతను కాదని మైలవరం జడ్‌పిటిసి ఎస్.తిరుపతిరావును వైసిపి అధిష్టానం ఇన్చార్జిగా నియమించింది. దీంతో వసంత టిడిపిలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. గత ఏడాది నుండి వైసిపి అధిష్టానంపై వసంత బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఇటీవల ఆయన చేసిన విమర్శలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. దీంతో గత నెల రోజులుగా వసంత టిడిపిలో చేరి మళ్లీ మైలవరం నుంచి పోటీ చేస్తారని ప్రచారం సాగుతోంది. దీంతో మాజీ మంత్రి దేవినేని ఉమా కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి సొంత పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేసి కన్నీటిపర్యంతమయ్యారు. కొంతమంది పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు ప్రెస్‌మీట్లు పెట్టి వసంత రాకను వ్యతిరేకించారు. దీంతో వసంతే టిడిపి తరుపున పోటీ చేస్తారనే ఊహాగానాలకు బలం చేకూరినట్లయింది. అంతేగాక 'ఈసారి నీకు సీటు లేదు, పార్టీ అధికారంలోకి వస్తే ఎంఎల్‌సి ఇస్తాం" అని ఉమాకు టిడిపి అధిష్టానం హామీ ఇచ్చినట్లు విస్తతంగా ప్రచారం జరుగుతోంది. అప్పటినుండి ఉమా కొంత ఇబ్బందికరంగా ఉంటూ పదేపదే వసంతపై విమర్శలు చేస్తున్నారు. మైలవరం సీటు తనదేనంటూ సోషల్ మీడియాలో ప్రతిరోజూ (మిగతా 6లో)



విజయవాడలోని పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతు నేతలు

ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు
- పౌర సరఫరాల కార్యాలయం వద్ద రైతుల ధర్నా

విజయవాడ : ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 40 రోజులు దాటుతున్నా రైతులకు ఇంతవరకు డబ్బులు ఇవ్వకపోవడం శోచనీయమని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు అన్నారు. ధాన్యం బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యాన గురువారం విజయవాడలోని పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో హరిబాబు మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల పేరుతో (మిగతా 6లో)

76 మందికి గుండె చికిత్సలు

ఆంధ్రా హాస్పిటల్స్ ఎమ్‌డి డాక్టర్ రామారావు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ సౌజన్యంతో ఆంధ్రా హాస్పటల్స్‌లో ఉచితంగా 76 మంది పిల్లలకు గుండె ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు హాస్పిటల్ ఎండీ డాక్టర్ పివి రామారావు తెలిపారు. గురువారం ఆంధ్ర హాస్పటల్స్ హార్ట్ అండ్ బ్రెయిన్ ఇన్‌స్టిట్యూట్‌లో రోటరీ క్లబ్ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుంచి ఆంధ్ర హాస్పిటల్స్‌లో 4వేల వరకు పిల్లల గుండె సర్జరీలు, ఇంటర్వెన్షన్స్ చేసినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ విజయవాడ సమకూర్చిన రూ.65,22,873 నిధులతో 76 మంది పేదపిల్లలకు గుండె శస్త్ర చికిత్సల ప్రాజెక్టు ప్రారంభించామని తెలిపారు. రోటరీ తరపున ముఖ్యఅతిధిగా హాజరైన రోటరీ జిల్లా 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్తా) మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ సంస్థ వైద్య సేవలకు నిధులు సమకూర్చడంలో ముందుంటుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు చైర్మన్ డాక్టర్ జి.వి.మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు క్లబ్ సభ్యుడు చంటిరాజు కుమారుడు హెలి ప్రైమరీ కాంటాక్టు పర్సన్‌గా, జి.భాను ప్రకాష్ సెకండరీ కాంటాక్టు పర్సన్‌గానూ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యులు దిలీప్, విక్రమ్, శ్రీమన్నారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె.రవికుమార్, ఆర్.యన్.వి.వి రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సల నిమిత్తం విరాళం చెక్కును రోటరీ క్లబ్ ప్రతినిధులు రామారావుకు అందజేశారు.



చెక్కును అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల: అభివృద్ధికి పనులకు ప్రాధాన్యత ఇస్తూనే, మరోపక్క సంక్షేమ పథకాలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.17 లక్షలతో స్థానిక 5వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మలక్ బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జన్‌రావు, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపిడిఓ కె దీప్తి పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం చీఫ్ ఆర్గనైజర్‌గా కర్లపాటి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం చీఫ్ ఆర్గనైజర్‌గా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కర్లపాటి తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు రాజారావుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, ఔన్నత్యానికి కృషి చేస్తానన్నారు.



కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-మైలవరం: శ్రీ అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చిలుకూరివారి గూడెం 1995-96 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.35 వేలు విలువ చేసే కంప్యూటర్ యూనిట్, వాటర్ డిస్పెన్సర్‌ను గురువారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, పుల్లూరు పిఎసిఎస్ అధ్యక్షులు చిలుకూరు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



తిరుమలగిరి హుండీల ఆదాయం రూ.35 లక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీలను 140 రోజుల కాలానికి విజయవాడ రాంనగర్ రూపబాయమ్మ ట్రస్ట్ కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ధర్మకర్తలు చింతల నరసింహారావు ఆధ్వర్యంలో గురువారు లెక్కించారు. నగదు రూ.35,16,710, 11 గ్రాముల బంగారం, 522 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రవీంద్ర భరద్వాజ్ తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంటపాలెంనకు చెందిన వైసిపి నాయకుడు తోట శంకర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎలమంచిలి రాఘవ, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

15 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో ఉన్న శుభమస్తు ఫంక్షన్ హాల్లో కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో టిఎన్ఎస్ఎఫ్ సహకారంతో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ మేళాలో 15 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్, జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు.



సాగు లీజు పేరుతో డబ్బుల వసూళ్ల దుర్మార్గం : టిడిపి



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

మండలంలోని ఫీల్డ్ లేబర్ సొసైటీల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి మండల టిడిపి అధ్యక్షులు రామినేని రాజశేఖర్ ఇబ్రహీంపట్నం తాసిల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ దళిత బలహీనవర్గాల, పేద రైతులకు చెందిన లంక భూములకు పట్టాల పంపిణీ చేశామని ప్రగల్బాలు పలికిన వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు సాగు లీజు పేరుతో డబ్బులు వసూలు చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని, దీనిని వెంటనే విరమించుకోవాలని కోరారు. ఉచితంగా శాశ్వత హక్కు కల్పించాలని, గతంలో పట్టాల పంపిణీలో డబ్బులు వసూలు చేశారని వాటి మీద సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవిటి రాజేశ్వరరావు, రెంటపల్లి వెంకటేశ్వరరావు, కోట ఆదాం కొల్లిమర్ల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

నెడ్ కాప్ చైర్మన్‌గా వేల్పుల



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తాడేపల్లి నెడ్ కాప్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. తాడేపల్లి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

9న లోక్ అదాలత్

ప్రజాశక్తి-తిరువూరు: మార్చి 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేసేందుకు సన్నాహక సమావేశం తిరువూరు కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ కె.మోతీలాల్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేటట్లు పోలీసులు, న్యాయవాదులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి అంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఫెర్రీ ప్రాంతానికి చెందిన ఏపీసిపిడిసిఎల్‌లో లైన్ మైన్‌గా చేస్తూ విద్యుత్ షాక్‌తో మృతిచెందిన కన్నా వీరాంజనేయులు కుటుంబానికి యాక్సెస్ బ్యాంకు అధికారులు రూ.28 లక్షల చెక్‌ను అందజేశారు. గురువారం బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో బ్యాంకు ఆంధ్ర సర్కిల్ అధికారి రవీంద్రనాథ్, సర్కిల్ శాలరీ అధికారి ఎం.వి.ఎస్.ఎన్ కిషోర్ బాధితుడి భార్య రాజేశ్వరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధాన అధికారి పఠాన్ మస్తాన్ వలి, ఇబ్రహీంపట్నం బ్యాంకు మేనేజర్ ఎండి మునీర్, ఈఈ జిబి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వేగంగా చెరువు అభివృద్ధి పనులు



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో ఊర చెరువు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. గురువారం చెరువు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ ఇప్పటికే కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని, చెరువు చుట్టు వాకింగ్ ట్రాక్ వెంబడి లైటింగ్, మొక్కలు నాటుట మొదలగు పనులు కూడా పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మెపల్లి నరేంద్ర, వైసిపి నాయకులు కాటగాని నరసింహారావు, డిఇ శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిటిడికి కూరగాయలు వితరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ధార్మిక సేవలలో సామాజిక సేవలు మిళితం కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ధార్మికవేత్త మండవ కుటుంబరావు స్ఫూర్తితో మరడ నాగేంద్ర (నాగు) ఆధ్వర్యంలో స్థానిక నక్కల రోడ్డు నుండి దాతల సహకారంతో టిటిడి నిత్యాన్నదాన పథకానికి ఉచిత కూరగాయల పంపిణీ వాహనాన్ని గురువారం కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు, డాక్టర్ బుర్రా అనూప్, పూజిత, ధూళిపాళ సాయి ప్రశాంత్, అక్షయ ఫార్మసీ అధినేత వివేక్, బాలాజీ ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు కొప్పుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



తూతూమంత్రంగా కొండపల్లిలో ఎపిపిసిబి తనిఖీలు


కాలుష్యంపై వివరాలు సేకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ వెదజల్లుతున్న కాలుష్యంపై పత్రికల్లో వస్తున్న కథనాలపై, స్థానికుల నుండి వస్తున్న ఫిర్యాదులపై కాలుష్య నియంత్రణ మండలి స్పందించింది. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఎపిపిసిబి అధికారులు కాలుష్య తీవ్రతను కొలిచే పనిని మొదలుపెట్టారు. ఎన్టీటీపీఎస్ అధికారుల కనుసన్నల్లో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పని చేయడంపై పట్టణ ప్రజలు, కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీటీపీఎస్ కాలనీల్లోని చెట్ల కింద, వారు నిర్దేశించిన ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించి కాలుష్యం తక్కువగా ఉందని చెప్పేందుకు చేసిన ప్రయత్నంపై దర్గా పీఠాధిపతి అల్తాఫ్ బాబా, కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యుడు చెరుకుమల్లి సురేష్ తదితరులు అభ్యంతరం తెలిపారు. పట్టణంలోని నాలుగు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలని కోరారు. దీంతో వారు అక్కడి నుంచి శ్రామికనగర్ (కొత్తగేటు) వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. ఓ భవనంపై కాలుష్య తీవ్రతను తెలిపే పరికరాన్ని ఏర్పాటు చేసి 24 గంటలు పరిశీలనలో ఉంచారు. పూర్తి స్థాయిలో తనిఖీలు కొనసాగిస్తామని చెప్పి వెళ్లిపోయారు. ఎపిపిసిబి పట్టణ ప్రజలను మభ్యపెట్టి ఎన్టీటీపీఎస్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తుందని అల్తాఫ్ బాబా ఆరోపించారు. గతంలో కూడా ఇలాగే ఎన్టీటీపీఎస్ కనుసన్నల్లో తనిఖీలు చేసి ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

రహదారి ఏర్పాటు చేయండి : ఆర్‌డిఒ



అధికారులకు సూచనలు ఇస్తున్న ఆర్‌డిఒ వాణి

ప్రజాశక్తి-మోపిదేవి : పంచాయతీ పరిధిలోని లేఅవుట్ 3లో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి త్వరితగతిన ఎస్టీ కుటుంబాలకు రహదారి నిర్మాణాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం ఆర్డీఓ వాణి స్థానిక రెవిన్యూ అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం మోపిదేవి నుండి రావివారి పాలెం వెళ్లే రహదారులో ఉన్న లేఅవుట్ 3 ని ఆర్డీవో నేరుగా పరిశీలించి ఆక్రమణలపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లేఔట్ లో ఉన్న ఎస్టీ కుటుంబాలను పలకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణం లేక డ్రైన్ లో నుండి నడిచి వెళ్లాల్సి వస్తుందని కనీసం మౌళిక వసతులు అయిన తాగునీరు, మరుగుదొడ్లు కూడా లేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్డిఓ దష్టికి ఎస్టీ కుటుంబాల వారు తీసుకువచ్చారు. ఎస్టీ కుటుంబాలకు రహదారు లేకుండా ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తుంటే రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్టీ కుటుంబాల వారికి సెంటున్నర చొప్పున పట్టా అందించి కేవలం సెంటు స్థలంలోని ఇల్లు నిర్మించారని , మరుగుదొడ్లు, రహదారి కూడా నిర్మాణం చేపట్టలేదంటూ జనసేన నాయకులు ఈ సందర్భంగా ఆర్డీవో దష్టికి తీసుకువచ్చారు. జగనన్న లేఔట్ లో ఇంటి నిర్మాణం కోసం స్థలం తీసుకొని గోడౌన్ నిర్మాణం చేపట్టగా బిల్లులు చెల్లించారంటూ జనసేన నాయకులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్రమణలను తొలగించి.. రహదారి, మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్డీవో స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు .లేఔట్ లో జరిగిన ఆక్రమణలు, అక్రమాలపై విచారణ నిర్వహించి సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామన్నారు. తాసిల్దార్ ఎం శ్రీవిద్య, ఆర్ఐ సునీల్ ,వీఆర్వోలు మూర్తి, రమణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్ ఉపాధ్యక్షులు భోగిరెడ్డి సాంబశివరావు పార్టీ నాయకులు మెరకనపల్లి సురేష్ లోలాక్షుడు, కామిశెట్టి శ్రీనివాసరావు, మత్తి వంశీ తదితరులు ఉన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాలకు అందని సరుకులు

- చిన్నారులు, గర్భిణుల ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రైస్, కందిపప్పు, నూనెలు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా కాకపోవడంతో ప్రీ స్కూల్ పిల్లలకు ఆహారం అందిం చేందుకు కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 60 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన నుండి అంగన్వాడి కేంద్రాలలోని ప్రీ స్కూల్ పిల్లలకు రావాల్సిన రైస్, కందిపప్పు, నూనె లు నెల రోజులు కావస్తున్న అధికారులు నిర్లక్ష్యం వల్ల నిత్యావసర సరుకుల అందలేదని అంగన్వాడీ కార్యకర్తలు చెప్తున్నారు. దీని కారణంగా అంగన్వాడీలకు వస్తున్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించలేని పరిస్థితి ఏర్పడిందని చెప్తున్నారు. నిత్యవసర సరుకులను వెంటనే తమ కేంద్రాలకు అందించాలని కార్యకర్తలు కోరుతున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఉప్పాల రాము

స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు : ఉప్పాల రాము

ప్రజాశక్తి-పెడన : నెలాఖరులోగా నియోజవర్గంలోని మున్సిపాలిటీతో సహా అన్ని మండలాల్లో సమస్యలు అనేది లేకుండా చూడాలని ఆయా సంబంధిత అధికారులకు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము ఆదేశించారు. స్థానిక మార్కెట్ యార్డ్ లోని జిల్లా, మండల శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నియోజవర్గ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, ఇళ్ల పట్టాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆయా గ్రామాల్లోని జగనన్న కాలనీలోని ఖాళీగా ఉన్న స్థలాలు అర్హులైన లబ్ధిదారులకు ఇచ్చేలా ఏర్పాటు చేయాలని అన్నారు. కోడూరు మండలం చిట్టి గూడూరు 230 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని అయితే ఆ లబ్ధిదారులకు రోడ్డు మార్గం చూపించాలని కోరారు. ఎన్నికల కోడ్ కి ముందుగానే ఆయా గ్రామాల్లోని సమస్యలను త్వరితగతిన తీర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రైతులకు ధాన్యం నగదు చెల్లించాలి



ప్రజాశక్తి-కోడూరు : రైతుల వద్ద ఆర్బికేల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం నగదు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోడూరు మండల రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు మండల వ్యాప్తంగా ఆర్బికెల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వ నిబంధన ప్రకారం 21 రోజులు లోపు నగదు చెల్లించాలని, కానీ 40 రోజులు అవుతున్నప్పటికీ ఇంతవరకు నగదు చెల్లించలేదని ఆరోపించారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు కూడా ఇంతవరకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు కూడా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతులకు ధాన్యం నగదు చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు రేపల్లె యోగ ప్రకాష్,చెక్కా వెంకటేశ్వరరావు,రామకష్ణ రాజు పాల్గొన్నారు.



సహాయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పేదవారి కోసం సహాయ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందననీయమని ఏ పి ఎస్అర్‌టిసీ చైర్మన్ పిన్నింటి మహేష్ అన్నారు.గురువారం మచిలీపట్నం లో సహాయ ఫౌండేషన్ కు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ చేపట్టిన రూ. 15 భోజనం కార్యక్రమం పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, పేద ప్రజల దీవెనలు,బందరు ప్రజల ఆశీస్సులతో మీ సేవలు దిగ్విజయంగా కొనసాగుతాయని తెలిపారు. సంస్థ అధ్యక్షులు ఎం డి ఉస్మాన్ బాషా, మీడియా విభాగం చైర్మన్ కాగిత సాంబశివరావు, మహిళ విభాగం కోశాధికారి మాజేటి లక్ష్మి కాంతం, విన్నకోట సంధ్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

బసవమ్మ నియామకం అభినందనీయం

ప్రజాశక్తి-పమిడిముక్కల : డిసిసి ఉపాధ్యక్షులుగా కొడాలి బసవమ్మ నియామకం అభినందనీయమని, ఈ నియామకం కాంగ్రెస్ పార్టీ మంచికి మానవత్వానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే డివై దాస్ అన్నారు. గురువారం మండలంలోని హనుమంతపురంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని ఆయన అన్నారు. సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ ప్రతిష్టంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దనేకుల మురళీమోహ న్రావు, ఓ మోహన్ రావు, సామిరెడ్డి పాల్గొన్నారు.



వాటర్ ఫిల్టర్ బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం : పురుషోత్తపట్నం గ్రామ కాపురస్తులు ఎలమంచిలి వెంకట శివప్రసాద్, సుజాత కుమారుడు ఎలమంచిలి సందీప్ (అమెరికా) వారి తాతగారైనటువంటి ఎలమంచిలి సత్యనారాయణ, నానమ్మ రజిని కుమారి పేర్ల మీద మంచినీళ్ళ ప్యూరిటీని స్థానిక గ్రంథాలయానికి వితరణగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వాటర్ ప్యూరిటీని ఉచి తంగా ఇచ్చిన దాతాకు శాలువా కప్పి అభినందించారు. గన్నవరం మండలం జడ్పిటిసి సభ్యురాలు ఎలిజిబెత్ రాణి, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, గ్రంథాల అధికారి కపానందం పాల్గొన్నారు.

మేడూరులో 'పల్లెబాట'

ప్రజాశక్తి-పమిడిముక్కల: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం- జనసేన కూటమి విజయం సాధిస్తుందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం మండలంలోని మేడూరు గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రోడ్లు కూడా వేయలేని దుస్థితిలో ఉందన్నారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమ పార్టీని ఆయన అన్నారు. మేడూరు గ్రామాభివద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో గుల్లపూడి సురేష్, కొల్లూరు బాబ్జి, ఏడుకొండలు, స్వామి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వర్ల కుమార్ రాజా

టవర్ సిగ్నల్స్ కనెక్షన్ల ఏర్పాటుకు ఆదేశం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో సరైన టవర్ సిగ్నల్స్ బ్రాడ్బ్యాండ్ కనెక్షన్లు వారంలోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు సర్వీస్ ప్రొవైడర్లను ఆదేశించారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ ,జియో ఫైబర్ నెట్ వోడాఫోన్, ఆక్ట్ సర్వీస్ ప్రొవైడర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రకాల సమాచార సాంకేతిక యాప్‌లను వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన బ్రాడ్బ్యాండ్ సౌకర్యంతో అంతర్జాల కనెక్షన్లు వారం రోజుల్లోగా ఏర్పాటు చేయాలన్నారు. అంతేగాక పోలింగ్ కేంద్రాల వారీగా సమాచార లోపం లేకుండా స్ట్రాంగ్, మీడియము, వీక్ టవర్ల సిగ్నల్సు జియో కోఆర్డినేట్ వివరాలను అందజేయాలన్నారు. కలెక్టరేట్లో త్వరలో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని అక్కడ రెండు బిఎస్ఎన్ఎల్ కనెక్షన్లు త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారులు సిపివో గణేష్ కష్ణ, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమారి, బిఎస్ఎన్ఎల్ డిజిఎం ఉమామహేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దుర్గా కిషోర్, డిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : వడ్డే



మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : భారతదేశం 2047 నాటికి విశ్వ గురువుగా అవతరించేందుకు ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ఏజీఅండ్ఎస్‌జి సిద్ధార్థ కళాశాలలో గురువారం జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంవాద్ ఇండియా 2047 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థు లు, యువకులను ఉద్దేశించి మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వం కల భారతదేశం సెక్యులరిజం, సమానత్వం అన్నవి చట్టం ముందు అందరూ సమానమే అని స్పష్టం చేస్తుం ద న్నారు. బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిపౌరుడు తన కర్తవ్యంగా భావించాలన్నారు. యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని భారతీయులు బానిసత్వం వీడి స్వతంత్రభావంతో తన జీవితాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని స్వామి వివే కానంద సూచనలు పాటించాలన్నారు. ఈసందర్భంగా అభివద్ధి చెందిన భారతదేశం సంకల్పం, వలసవాద మనస్తత్వం జాడను తొలగిచండం, మన వారసత్వం గురించి గర్వపడడం, ఐక్యత, పౌరుల విధులను నిజాయితీతో నేరవేర్చడం అనే అంశాలపై మాట్లాడిన విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ, తతీయ బహుమతులుగా మోది 2.0 అనే పుస్తకాలను అంద జేశారు. కళాశాల కన్వీనర్ టి శ్రీహరిరావు, ఏఓ ఎల్ కె మోహన్ రావు, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వి శ్రీరామ్, లయన్ల క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె శేఖర్ బాబు, టి నరసింహారావు, ఎండి నూర్ పాల్గొన్నారు.


సెంట్రల్ నియోజకవర్గంలో సాగుతున్న జన శంఖారావం


62వ డివిజన్‌లో ఖాళీ స్థలం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు


పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న బాబూరావు


జన శంఖారావానికి ఘన స్వాగతం



కమ్యూనిస్టులతోనే నగరాభివృద్ధి సాధ్యం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- 'సెంట్రల్'లో జన శంఖారావం ప్రారంభం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్ నగర్ : విజయవాడ అభివృద్ధి ఒక్క కమ్యూనిస్టులతోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. గతంలోనూ, ఇప్పుడు ఎన్నికైన వైసిపి, టిడిపి ప్రజా ప్రతినిధులు తాము ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేక వాలంటీర్లకు కుక్కర్లు పంపిణీ చేసుకుంటూ వారిని మభ్యపెడుతున్నారని విమర్శించారు. వారు కుక్కర్లను నమ్ముకుంటే తాము ప్రజలను నమ్ముకున్నామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు సాగే "సిపిఎం జన శంఖారావం' పాదయాత్ర గురువారం ప్రారంభమైంది. పాయకాపురం ప్రకాష్‌నగర్ సెంటరులో ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈనెల 27వ తేదీ వరకు సాగే పాదయాత్ర నేతృత్వం వహిస్తున్న సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ వాంబేకాలనీలో ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వకుండా అందులో కబేళా ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం దారుణమన్నారు. నగరాభివద్ధికి పాటుపడుతూ ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలని, కమ్యూనిస్టులకు అండగా నిలవాలని కోరారు.

62వ డివిజన్ ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మించాలి

62వ డివిజన్ ఖాళీ స్థలం మందుబాబులకు, గంజాయి బ్లేడు బ్యాచ్‌లకు అడ్డాగా మారిందని స్థానిక మహిళలు బాబూరావు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన పోలీసు అధికారులతో ఫోన్ చేసి సమస్యను వివరించారు. స్థానిక శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌తోనూ మాట్లాడారు. ఖాళీ స్థలంలో ఉన్న చెత్తను వెంటనే తీసివేయాలని, లేనిపక్షంలో స్థానికులతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. నివాస ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు.

కమ్యూనిస్టుల హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు : కాశీనాథ్

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంతాల నుండి మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికైన సిహెచ్.బాబూరావు విఎంసిలో స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఉండి ఈ ప్రాంతాన్ని అభివద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు. సింగ్‌నగర్ ఫ్లైఓవర్, బుడమేరుపై కొత్త వంతెన ఆయన హయాంలోనే నిర్మాణానికి నోచుకున్నాయన్నారు. నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని అన్నారు.

బిజెపి చేతిలో వైసిపి, టిడిపి, జనసేన కీలుబొమ్మలు
సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి, టిడిపి, జనసేనలు బిజెపి చేతిలో కీలుబొమ్మలని విమర్శించారు. నిత్యం ప్రజలకు అండగా ఉండి ప్రజా సమస్యల మీద పనిచేసే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని కోరారు.



ఈ పాదయాత్ర 61, 62, 63, 64 డివిజన్లో ఉత్సాహంగా సాగింది. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కోట కళ్యాణ్, బి.సత్యబాబు, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు, కష్ణ, టి.ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు చింతల శ్రీను, వై.సుబ్బారావు, ఎం.సీతారాములు, ఝాన్సీ, ఎస్‌కె.పీరు, సుజాత, ఎన్.నాగేశ్వరరావు, ఎం.బాబూరావు, ఎస్‌కె.నిజాముద్దీన్, వెంకట్ రెడ్డి, సిపిఐ నేతలు నక్కా వీరభద్రరావు, కె.భాస్కరరావు, రాము, శివకుమార్ పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల కేంద్రంలోని 'ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌లో గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశానికి జరిగే పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు మోడల్ పరీక్ష జరిగింది. ఈ పరీక్ష పేపర్‌ను ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిన కోటేశ్వరరావు ప్రజాపతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఈ సంస్థ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హన్న, విజయ్‌కుమార్ చాట్ల పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి-విస్సన్నపేట: నరసాపురం గ్రామంలో బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు అల్లు నాగేశ్వర్ రెడ్డి, సోమి కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు అల్లు గణపతిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు వైసిపి సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాసు, సుధారాణి, రాంబాబు, చెన్నారెడ్డి, నాగమయ్య పాల్గొన్నారు.

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లను వైసిపి మైలవరం నియోజకవర్గ ఇంచార్జి సర్నాల తిరుపతిరావు గురువారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి రామినేని దేవీప్రవీణ్యవీరస్వామి నాయుడు, చాట్ల రాబర్ట్, ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో గురువారం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి స్వర్ణాల తిరుపతిరావు పాల్గొన్నారు. **అజిత్ సింగ్‌నగర్:** కండ్రిక కమ్యూనిటీ హాల్లో వాలంటీర్లను ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు సత్కఇరంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, గణేష్ పాల్గొన్నారు. **కంచికచర్ల:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సకాలంలో లబ్దిదారులకు చేరవేయటంలో వాలంటీర్ల కృషి అభినందనీయమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. మండల స్థాయిలో ఉత్తమ వాలంటీర్లుగా ఎంపికైన వారిని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మలక్ బషీర్, వైస్ ఎంపిపిలు బండి మల్లిఖార్జన్ రావు, వెలగలేటి మాధవి, ఎంపిడిఓ దీప్తి, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు పాల్గొన్నారు.


సింగ్‌నగర్‌లో...


కంచికచర్లలో...

డ్రైన్లో పడి ఆటో డ్రైవర్ మృతి

- శ్మశానవాటిక వద్ద కుటుంబ సభ్యులు, ఆటో డ్రైవర్ల ఆందోళన
- మద్దతు పలికిన సిపిఎం నేత సిహెచ్ బాబూరావు


కుటుంబ సభ్యులు, ఆటో డ్రైవర్ల ఆందోళనలో బాబూరావు తదితరులు


అప్పన్న (ఫైల్)

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

విజయవాడ వాంబేకాలనీలో నగర పాలక సంస్థ అవుట్‌ఫాల్ డ్రైన్లో పడి కదిరి అప్పన్న (47) అనే ఆటో డ్రైవర్ మరణించాడు. ఆయనకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆయన మతితో వారు నిరాశ్రయులయ్యారు. సంఘటనా స్థలానికి వచ్చి మృతుడి కుటుంబ సభ్యులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పరామర్శించారు. అలాగే ప్రభుత్వం, నగరపాలక సంస్థ బాధ్యత తీసుకొని మృతుని కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం సింగ్‌నగర్‌లోని శ్మశానవాటిక వద్ద మృతుని కుటుంబ సభ్యులు, ఆటో డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో సిపిఎం నేత సిహెచ్. బాబూరావు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుర్ఘటనకు నగరపాలక సంస్థ బాధ్యత వహించాలన్నారు. లోతైన అవుట్ ఫాల్ డ్రైన్లో గతంలో కూడా ఇదే ప్రాంతంలో ప్రమాదాలు జరిగి పలువురు మరణించిన సంఘటనలు ఉన్నా రక్షణ చర్యలు తీసుకోవడంలో నగర పాలక సంస్థ విఫలమైందన్నారు. ఇప్పటికైనా అవుట్ ఫాల్ డ్రైన్లపై మూతలు (స్లాబులు) ఏర్పాటు చేయాలని, కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వ చెప్పినా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పీర్ సాహెబ్, ఆటో యూనియన్ నాయకులు రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-విస్సన్నపేట: ఢిల్లీలో రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విస్సన్నపేటలో రైతు సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన గురువారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలతో మాట్లాడి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, రైతు సంఘం మండల కార్యదర్శి పులిబల్ల ఏడుకొండలు, అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు రత్నాచారి, జిల్లా నాయకులు పసుపులేటి కోటేశ్వరరావు, వైఎంఎస్ జిల్లా నాయకులు నరసింహారావు పాల్గొన్నారు.



రైతులపై దమనకాండపట్ల ఆగ్రహం



చల్లపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్ష కమిటీ నేతలు

ప్రజాశక్తి-చల్లపల్లి : కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అరాచకపాలన సాగుతోందని పలువురు నేతలు అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్రంలో జర్నలిస్టులపై జరిగిన దాడులను ఖండిస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటంలో పోలీసుల కాల్పులు మరణించిన శుభకరం సింగ్ కు జోహార్ లు అర్పిస్తూ నిరసన తెలిపారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో పలువురు జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతులకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫార్సు అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, ఫజుర్లా ఖాన్ గోళ్ళ సాంబశివరావు, సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు అడ్డాడ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్ రిజ్వాన్, మాజీ ఎంపీటీసీ జగ్గారపు బాబురావు సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ పరుచూరి జనార్దన్ రావు, జై భీమ్ పార్టీ నాయకులు దాసి సీతారామరాజు పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ ఉదయ్ కు వినతి పత్రం అందించారు.



పామర్రులో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

పామర్రు: ఢిల్లీలో రైతులు చేపట్టిన ఆందోళనకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం హింసాత్మక చర్యలకు వ్యతిరేకంగా పామర్రు సెంటర్లో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని మరిచి, వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో, రైతులు మళ్లీ పోరు బాటపట్టారన్నారు. వీరి న్యాయమైన కోరికలను, మోడీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ గంగాధర్, ముళ్ళపూడి విల్సన్. నాగభూషణం,. ఐ రాజు, బిల్డింగు, వ్యవసాయ, రైతు,కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



గుడివాడలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 36వ వార్డు నాగవర ప్పాడులో టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించి ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే వివిధ పోటీ పరీక్షలలో పాల్గొంటూ ప్రతిభ చూపాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ విద్యార్థులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయస్థాయిలో స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపిక అయిన విద్యార్థులు కిరణ్ కుమార్, రోషన్, జమీర్, గౌసియా బేగమ్లకు సురేష్ బాబు గురువారం బహుమతులు అందచేసి అభినందించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పట్నుంచే విద్యార్థులు చదువుతోపాటు వివిధ పోటీ పరీక్షల పట్ల అవగాహన ఉండాలన్నారు. ఎన్ఎంఎంఎస్ కు విద్యార్థులు ఎంపిక కావటంలో జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఏ. పద్మనాభరావు, ఉపాధ్యాయులు ఎస్, వెంకటేశ్వరరావు, చింతల శ్రీనివాస్, నవీన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తిరుపతమ్మ ఆలయాన్ని సందర్శించిన యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని పాత గన్నవరంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయాన్ని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు గురువారం సందర్శించారు. అమ్మ వారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఆయన నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అంతకముందు గ్రామస్థులు యార్లగడ్డకి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గన్నవరం పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు జస్థి శ్రీధర్ మాజీ సర్పంచ్ తులసీమోహన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు భాషా సాహిత్యానికి దుర్గాప్రసాద్ సేవలు అభినందనీయం



తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలవేస్తున్న బుద్ధప్రసాద్ తదితరులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : మాతృభాషను మరువకుండా జీవితంలో ఎదిగేందుకు ఇతర భాషలపై పట్టు సాధించడంతో పాటు తెలుగు వెలుగును, మహోన్నతమైన సాహితీ సంపదను గర్వకారణంగా భావిస్తూ మాతృభాషను సజీవంగా నిలిపేందుకు అందరూ కృషి చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సూచించారు. స్వచ్ఛంద సంస్థ సరసభారతి స్థాపించి తెలుగుభాష, సాహిత్యం కోసం ప్రత్యేక కృషి చేస్తున్న సాహితీవేత్త గబ్బిట దుర్గా ప్రసాద్ సన్మాన కార్యక్రమంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరసరభారతి ద్వారా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ మాతభాషను మరువనీయకుండా గబ్బిట దుర్గాప్రసాద్ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంస నీయమన్నారు. తెలుగు దనంలో ఉండే కమ్మదనం ఉగ్గుపాల వయస్సు నుం డే పిల్లకుఉ అందిస్తూ మాతభాష గొప్పదనాన్ని వారిలో నిలిచిపోయేలా తలితండ్రులు వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. తెలుగు సాహిత్యం వెలుగొందేలా అవిశ్రాంతంగా కృషిచేస్తున్న దుర్గాప్రసాద్ తనకు విద్యనేర్పిన గురువు కావడం గర్వకారణంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఉయ్యూరు చైర్మన్ వి సత్యనారా యణ, రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధానకార్యదర్శి జీవీ పూర్ణచంద్ పాల్గొని గబ్బిట దుర్గాప్రసాద్ను అభినందనలతో ముంచెత్తారు. తెలు గుబాష చదవడం, రాయడం, మాట్లాడడం ప్రతి తెలుగు కుటుంబంలో అలవాటుగా ఉండాలని లేని పక్షంలో తెలుగు భాష వైభవం కళ తప్పుతుందని దుర్గాప్రసాద్ అన్నారు. అమ్మ భాషను ఆదరించడం మాతృభాషలో మాట్లాడడం గర్వకారణంగా భావించాలన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : మండల పరిధిలోని నెప్పల్లి గ్రామంలో జూనియర్ కబడ్డీ పోటీలను రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు, యువ నాయకుడు జోగి రాజీవ్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మండల యూత్ నాయకులు చోరగుడి. పవన్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు జోగి రాజీవ్

రేపు హంసలదీవికి ప్రత్యేక బస్సు సర్వీసులు : డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 24వ తేదీ మాఘ పౌర్ణమి సందర్భంగా హంసలదీవి సముద్ర స్నానాలకు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి 24 తేదీ శనివారం సాయంత్రం వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హంసలదీవి సముద్ర స్నానాలకు వచ్చే యాత్రికుల కోసం బస్ సర్వీసులు నడుస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హంసలదీవిలోని వేణుగోపాలస్వామిని దర్శించుకుని సముద్ర స్నానాలు ఆచరించాలని డిపో మేనేజర్ తెలిపారు



కాలక్షేప మండపం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

మండపం ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసుకున్న దేవస్థాన కాలక్షేప మండప ప్రారంభోత్సవం గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో కాలక్షేప మండప నిర్మాణానికి గత అనేక దశాబ్దాలుగా జరుగుతున్న ప్రయత్నాలు నేటికి నెరవేరాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు చింతల భాస్కరరావు, దేవస్థాన చైర్మన్ గంటా చంద్రశేఖర్, సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణ, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, ఆరేటి భారతి, కాకొల్లు రాధిక, తాత రజనీకుమారి, ఎంవి నారాయణరెడ్డి, దేవస్థాన అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలు సంభవిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో మాతా శిశు మరణాలు జరగకుండా నియంత్రించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వైద్యాధి ,కారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో మాతాశిశు మరణాలపై జిల్లాస్థాయి సమావేశం నిర్వహించి నాలుగు కేసుల గురించి సంబంధిత పిహెచ్సి వైద్యాధికారులు ప్రైవేట్ వైద్యులు, బాధితుల కుటుంబాలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భవతులు ప్రసవించే సమయంలో వారి పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. గర్భవతులు వారికి ఇష్టపూర్వకంగా సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లినప్పుడు అక్కడి వైద్యులు ప్రసవానికి సంబంధించిన అన్ని సౌకర్యాలు కల్పించారో లేదో ఓసారి తనిఖీ చేయాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో గర్భవతులు చేరినప్పుడు వారి వద్ద తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే అన్ని వసతులు ఉన్న పై స్థాయి ఆసుపత్రులకు పంపేందుకు వీలుగా ముందుగానే సంబంధిత ఆసుపత్రులతో వారు అనుసంధానం చేసుకున్నారా లేదా తప్పనిసరిగా గమనించాలన్నారు. ప్రసవానికి సంబంధించిన వసతులు లేవని గుర్తించిన రెండు ఆసుపత్రులకు షోకాస్ నోటీసులను జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్, మచిలీ పట్నం జిజిహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ రమేష్ కుమార్, ఐసిడిఎస్ పిడి సువర్ణ పలువురు ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 41, 42, 43వ డివిజన్లోని వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్‌ను బిటి రోడ్‌గా అభివృద్ధి చేసే పనులను గురువారం విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైసిపి పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ షేక్ ఆసిఫ్, 41, 42 డివిజన్ల కార్పొరేటర్లు మహమ్మద్ ఇర్ఫాన్, పడిగపాటి చైతన్య రెడ్డి, వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

8 మంది గిరిజనులకు అటవీ భూమిపై శాశ్వత హక్కు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వం కల్పించిన అటవీ హక్కుల చట్టానికి చట్టబద్ధత కల్పించి పట్టాలు మంజూరు చేయడం ద్వారా శాశ్వత లబ్ధి చేకూరుస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. అటవీ హక్కుల చట్ట నిబంధనలను పరిశీలించి అర్హులైన గిరిజన లబ్ధిదారులకు ఆర్ఓఎఫ్ఆర్ యాక్ట్ ప్రకారం సాగు చేసుకుంటున్న అటవీ భూమిపై శాశ్వత హక్కు కల్పించడంలో భాగంగా 8 మంది గిరిజనులకు 11.44 ఎకరాలకు భూమికి మంజూరైన పట్టాలను గురువారం ఆయన నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ తెగల సంక్షేమం, సాధికారిత ఇన్‌చార్జ్ అధికారిణి జె.సునీత పాల్గొన్నారు.




డిజిటల్ అనుసంధానంతో రైతులకు సుస్థిర ఆదాయం

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆధునిక సాంకేతిక ప్రపంచంలో అందుబాటులో ఉన్న డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయాన్ని పొందొచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరంలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నాబార్డు ఏపీ ప్రాంతీయ కార్యాలయం....స్మాల్‌ఫార్మర్స్ అగ్రీ బిజినెస్ కన్సార్టియం (ఎస్ఎఫ్ఏసీ), ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) భాగస్వామ్యంతో తరంగ్ పేరుతో ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఉత్పత్తులు



ప్రదర్శన, అమ్మకం మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. నాబార్డు జీఎం డా. కేవీఎస్ ప్రసాద్, డీజీఎం సీఆర్ అబువరాజన్ తదితరులతో కలిసి 44 స్టాళ్లను సందర్శించి.. వాటిని ఏర్పాటు చేసిన రైతు గ్రూపుల సభ్యులతో మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులు చేసి ఒక ఎఫ్‌పీవో ఉత్పత్తులను స్వయంగా కొనుగోలు చేశారు.



వాలంటీర్లకు పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వాలంటీర్లు వారియర్లలాగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం జరిగిన వాలంటీర్ల పురస్కారాల వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమంలో భాగంగా 35వ డివిజన్ బాప్టిస్ట్‌పాలెం 191వ సచివాలయంలో 34, 35, 54, 55, 56 వ డివిజన్ల వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందించారు. వాలంటీర్లకు 247 సేవా మిత్ర పురస్కారాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి షేక్ ఆసిఫ్, 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఉమాకు మైలవరం సీటు లేనట్లేనా?

ఉమా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ముందుగా ఈనెల 7 నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానని చెప్పిన ఆయన మళ్లీ దానిని 12వ తేదీకి, ఆ తర్వాత 21వ తేదీకి వాయిదా వేశారు. నాలుగు రోజుల క్రితం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎట్టకేలకు టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కేశినేని చిన్నితో కలిసి బుధవారం రెడ్డిగూడెం, జి.కొండూరు మండలాల్లో 'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఉమాకు సీటు లేకపోయినా కార్యకర్తలను అయోమయంలో పడేసేందుకే ఆయన ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని టిడిపి శ్రేణులు బాహాటంగానే విమర్శిస్తున్నాయి. ప్రస్తుత పరిణామాలను చూస్తే వసంతకే టిడిపి టికెట్ దక్కుతుందని విస్తతంగా ప్రచారం జరుగుతోంది.

ఎసిబి వలలో శానిటరీ ఇన్‌స్పెక్టర్

నిర్వహించుకుంటున్నాడు. దీనిని తొలగించాలని పవన్‌కుమార్ ఆదేశించారు. లేకపోతే రూ.10 వేలు ఇవ్వాలని కోరారు. దీంతో సాయి కృష్ణ అంత ఇచ్చుకోలేనని రూ.8 వేలు ఇస్తానని చెప్పి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ఎసిబి అధికారుల సూచనల మేరకు పవన్ కుమార్‌కు డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నట్లు ఎసిబి ఎఎస్‌పి స్నేహిత్ తెలిపారు. అనంతరం పవన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేశారు. ఎసిబి దాడిలో ఇన్చార్జి డిఎస్‌పి ప్రదీప్, ఎస్‌ఐలు శ్రీనివాస్, సురేష్, నాగరాజు, రవికుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

రోజూ బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రికి ధాన్యం అమ్మిన రైతుల బకాయిలు విడుదల చేసే బటన్ నొక్కటానికి చేతులు రావటంలేదని విమర్శించారు. సంవత్సరమంతా కష్టపడి, పెట్టుబడి పెట్టి పంట పండిస్తున్న రైతులకు 15 రోజుల్లో డబ్బులు చెల్లిస్తామన్న ప్రభుత్వం...40 రోజులు దాటుతున్నా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. పంట పెట్టుబడి కోసం వడ్డీలకు అప్పులు చేసిన రైతులకు ఒక పక్క వడ్డీలు పెరిగిపోతున్నాయని, మరోపక్క కూలీలకు, ట్రాక్టర్ కిరాయిలకు డబ్బులు చెల్లించలేదని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్లో వచ్చిన తుపానుల వలన ధాన్యం ఆఫ్‌లైన్లో తోలారని, దానిని ఇంత వరకు ఆన్‌లైన్ చేయకపోవడం వలన డబ్బులు రావడంలేదని అన్నారు. వెంటనే ఆన్‌లైన్ చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. దీంతో రైతులు అధిక వడ్డీలకు, బంగారం లాంటివి తాకట్టు పెట్టి మరీ పెట్టుబడి పెట్టాల్సి వస్తోందన్నారు. పంట పెట్టుబడి ఖర్చుతోపాటు కౌలు కూడా చెల్లించాల్సి రావడం వల్ల కౌలు రైతులపై మరింత భారం పడుతోందన్నారు. అనంతరం పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డిఎం వీర పాండ్యన్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివ నాగేంద్రం, కోశాధికారి టీవీ లక్ష్మణస్వామి, ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, కె.ఏసుదాసు, వి.మరియ దాసు, అన్నే సుబ్బారావు, వి.శివశంకరరావు, ఎం.ఆంజనేయులు, ఇ.సాంబశివరావు, మాధు నాగేశ్వరరావు, యు.త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

పది, ఇంటర్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈవో) సీఎస్ఎస్ఎన్ రెడ్డి, డీఎస్ఈవో యూవీ సుబ్బారావు, ఏడీ కేవీఎన్వీ కుమార్ పాల్గొన్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో 26,507 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారన్నారు. వీరిలో 14,455 మంది బాలురు, 12,052 మంది బాలికలు ఉన్నారన్నారు. పరీక్షల నిర్వహణకు 151 పరీక్ష కేంద్రాలను, 151 చీఫ్ సూపరింటెండెంట్లను, డిపార్ట్మెంట్ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, అదనపు జిల్లా పోలీస్ అధికారి జి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి తహెరా సుల్తానా, పరీక్షల సహాయ కమిషనర్ దేవిద్రాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, ఇంటర్ ఆర్ఐఓ రవికుమార్, పోస్టల్ శాఖ సూపరింటెండెంట్లు సుధాకర్, శ్రీనివాసు, డిఎంహెచ్వో గీతాబాయి పాల్గొన్నారు.

వాలంటీర్లకు పురస్కారాలు అందజేత


ఉయ్యూరులో...


పెడనలో...


గన్నవరంలో...


గుడివాడలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ పేదల గుండెల్లో నిలిచిన జగనన్న వాలంటీర్లకూ పేదల గుండెల్లో స్థానం కల్పించారని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని ఉత్తమ వాలంటీర్లకు సత్కార కార్యక్రమం గురువారం ఉయ్యూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని వాలంటీర్లను సత్కరించారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలో 5 మంది వాలంటీర్లకు సేవా రత్న, 170 మంది వాలంటీర్లకు సేవ మిత్ర, మొత్తం 175 మందిని సత్కరించగా, ఉయ్యూరు మండలంలో ఇద్దరికి సేవా వజ్ర, 5 మందికి సేవా రత్న, 189 మంది వాలంటీర్లకు సేవ మిత్ర, మొత్తం 196 మందికి సేవా పురస్కారాలు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, ఎంపీపీ చీలి పద్మ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు సిడిసి ఛైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, ఆస్పత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ జే. కొండలరావు, కమిషనర్ పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన** : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వాలంటీర్లు, నాయకుల కషితోనే ఎన్నికలకు సిద్ధమవుతున్నామని సీఎం జగన్ పిలుపునిచ్చారని జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ లోని వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం వాలంటీర్లకు స్వర్ణ పథకం, సేవ,రత్న, వజ్ర,మిత్ర ఉత్తమ సేవ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి, మార్కెట్ యార్డ్ పర్సన్ గరికిపాటి చారుమతి నాయుడు, కౌన్సిలర్లు, ఆయా మండలాల అధ్యక్షులు, సర్పంచులు, జడ్పీటీసీలు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు, ఆర్ బి కే ఛైర్మన్లు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : పనిలో సమర్థత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇచ్చిన వారికే అవార్డులు, పురస్కారాలు లభిస్తాయని ఎంపీపీ అనగాని రవి అన్నారు. గన్నవరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మీటింగ్ హాలులో బుధవారం వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివ నాగరాజుకుమారి, కేసరపల్లి సర్పంచ్ మౌనిక, తెంపల్లి సర్పంచ్ శిరీష, అల్లాపురం సర్పంచ్ వెంకన్న బాబు, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, చిన అవుటపల్లి సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీడీవో సత్య కుమార్, గొల్లనపల్లి సర్పంచ్ శాంతి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ (నందివాడ)** : వాలంటీర్ల పేరు చెబితే చంద్రబాబు నాయుడు ఉలిక్కి పడుతున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. నందివాడ గ్రామంలోని కొండపల్లి కళ్యాణమండపంలో వాలంటీర్లకు వందనం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నందివాడ మండలంలోని 228మంది గ్రామ వాలంటీర్లు ఉండగా ఒకరికి సేవా వజ్ర, ఐదుగురికి సేవారత్న, 217 మందికి సేవా మిత్ర అవార్డులతో పాటు రూ. 34,50,000 నగదు పురస్కారాలు కొడాలి నాని అందజేసి సత్కరించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గా కుమారి, వైస్ ఎంపీపీ పూడి సుధాకర్, ఎంపీటీసీ చైతన్య కుమారి, వైసిపి నాయకులు దేశి రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండలి బుద్ధప్రసాద్ తదితరులు

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : అవనిగడ్డ నియోజకవర్గం ఐదేళ్లలో పూర్తిగా వెనుకబడిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జ్ మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఏటీఎం సెంటర్ సమీపంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వైసీపీ నాయకులు ఇసుక, బుసక, మట్టి దోచుకుని ఆ డబ్బులతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని విమర్శిం చారు. ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు పొందుతున్న గ్రామ వాలంటీర్లను వైసీపీ కార్యకర్తలుగా వాడుకోవటం సిగ్గుచేటు అన్నారు. గ్రామ వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవాలని, వద్దులకు పోస్టల్ బ్యాలెట్లు తెచ్చి వైసీపీకి ఓట్లు వేయించాలని ధర్మాన ప్రసాదరావు చేసిన వ్యాఖ్యలపై బుద్ద ప్రసాద్ మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై, ఫోర్ట్ ఎస్టేటుపై కూడా వైసీపీ దాడి చేయటం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్.చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, మాజీ అధ్యక్షులు నిడమా నూరి దిలీప్ ఎంపీపీ కోట విజయ రాధిక, జిల్లా తెలుగు యువతనాయకులు మోర్ల శివ పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక



ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని ఈదురుమద్దాలి గ్రామంలో తెలుగుదేశం, జనసేనకి చెందిన పలువురు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సమక్షంలో వైసిపిలో చేరారు. గ్రామానికి చెందిన 100 మంది వైసిపిలో చేరగా వారికి ఎంఎల్ఏ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, గోళ్ళ సోమేశ్వరరావు, తుమ్మల కోటేశ్వరరావు, సర్పంచ్ కుమారి చంద్రం, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయ ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట మోడల్ కాలనీ లో గురువారం శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు, అంకమ్మ, గణపతి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు పీట్లపై కూర్చొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విగ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పీఠపూజలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అలాగే మండలంలోని గౌరవరం గ్రామంలో ఏశాల ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. అనంతరం ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.


సమావేశంలో మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

పట్టాల పేరుతో మోసం : కొల్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : ఎన్నికలు రాగానే పేర్ని నాని దొంగ రాజకీయాలు మొదలెట్టారని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆరోపించారు. గురువారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పేర్ని నాని మరోమారు ప్రజలను మోసం చేయడానికి రెడీ అయ్యాడని ఇందులో భాగంగానే ఇళ్ళ పట్టాల పేరుతో స్ట్రీట్ ఫీల్డ్ పట్టాలు ఇచ్చి మోసం చేస్తున్నాడని అన్నారు. ఇంటి పట్టాలలో సర్వేనెంబర్ ఉంటుంది కానీ ఎస్ఎఫ్ నెంబర్ అనేది చరిత్రలో మొట్టమొదటిసారిగా తాను చూస్తున్న వింత అన్నారు. అలాగే వారి అనునియలకు భూములు కట్టబెట్టేందుకు అసైన్డ్ భూముల రెన్యువల్ పేరుతో సీసీఎల్ ఏ చీఫ్ సెక్రటరీ వద్దకు రెవెన్యూ అధికారులను పిలిపించుకుని వారిపై ఒత్తిడి చేస్తూ చీకటి దందా చేస్తున్నాడని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా భూములు కేటాయిస్తే చట్టం ప్రకారం చర్యలు తప్పవని కాబట్టి అధికారులు నిజాయతీగా, నిక్కచ్చిగా పని చేయాలని సూచించారు. మచిలీపట్నం నియోజకవర్గ అభివద్ధికి జగన్ 20 కోట్లు నిధులు ఇచ్చారని ప్రచారం చేస్తున్నాడని, ఆ 20 కోట్లు గత టీడీపీ హయాంలో మినరల్ కార్పొరేషన్ నుండి ముడా తీసుకొచ్చిన లోన్ ఎమౌంట్ లో మిగిలిన 18 కోట్లు కాదా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, పార్టీ కార్యదర్శి పిప్పళ్ళ వెంకట కాంతారావు, మాజీ హౌసింగ్ డైరెక్టర్ మరకాని పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కొండెక్కిన మల్లెపూల ధరలు

- కిలో మల్లెలు రూ.1000



ప్రజాశక్తి మైలవరం : సువాసనలు వేద జల్లుతూ మధురానుభూతులు పంచే మల్లెలు పెరిగిన ధరలతో వినియోగదారుల ముక్కుపుటాలను అ 'ధర కొడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని రీతిలో వాటి ధర పెరగటంతో కొనడానికి వినియోగదారులు జంకుతున్నారు. వేసవి సీజన్ వచ్చిందంటే చాలు మగువ మనసు మల్లెపూలు వైపే ఉంటుంది. మల్లె సీజన్ ప్రారంభంలోనే కేజీ వెయ్యి నుంచి రూ1500 వరకు ధర పలికింది .మూర 50. ఒకప్పుడు మూర ,15,20 ఉండేది. కేజీ పూలు 400 నుండి 600 వరకు ఉండేవి.ఓవైపు పెళ్లిళ్ల సీజన్ కావడంతో పూలకు మరింత గిరాకీ పెరిగింది. ఉద్యాన శాఖ మైలవరం డివిజన్ పరిధిలో మైలవరం, పుల్లూరు, చంద్రగూడెం, రెడ్డిగూడెం, ఏ కొండూరు లలో సుమారు 1500 ఎకరాల్లో మల్లి తోటలు విస్తరించి ఉన్నాయి. మల్లె తోటల్లో సహజంగా జనవరి నెలాఖరునుంచి వాతావరణం అనుకూలంగా ఉంటే పూల దిగుబడి ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి నుంచి మల్లెపూల సీజన్ ప్రారంభమై మార్చి, జులై ఆగస్టు వరకు దిగుబడి ఉంటుంది. తోటను బట్టి ఎకరం రూ 60 వేల నుంచి లక్ష వరకు రైతులు కౌలుకు తీసుకొని సాగు చేస్తుంటారు. ఎకరానికి రూ 50 వేల నుంచి 80 వేల వరకు పెట్టుబడులు పెడుతున్నారు.

తగ్గిన దిగుబడులు

ఈ ఏడాది మల్లెకు మంచి ధర ఉన్న సమయంలో దిగుబడి బాగా తగ్గింది. గతంలో ఎకరానికి ఈ రోజుల్లో రోజుకు 30 నుండి 50 కేజీల వరకు దిగుబడి వచ్చేవి. ప్రస్తుతం ఎకరానికి ఐదు కేజీలు కూడా



రాకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రావని రైతులంటున్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో పాటు తెగుళ్ల సోకటంతో గణనీయంగా దిగుబడులు తగ్గాయని పలువురు రైతులు అంటున్నారు.

మార్కెట్ సౌకర్యం కల్పించాలి
వజ్రాల వెంకటరెడ్డి, రైతు సంఘం మైలవరం మండల కార్యదర్శి



మండలంలోని చంద్రగూడెం ప్రధానంగా మల్లె వ్యాపారం సాగుతుంది. చంద్రగూడెం నుండి ఇతర రాష్ట్రాలకు రైతులు నేరుగా మార్కెటింగ్ చేసే సౌకర్యం లేకపోవడంతో మధ్య దళారులు ప్రవేశించి అందిన కాడికి కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతు కు గిట్టుబాటు ధర రావటం లేదు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా రైతులే నేరుగా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తే లాభం చేకూరుతుంది.

తీవ్రంగా నష్టపోతున్నాం
సుబ్బారావు. రైతు .చంద్రగూడెం.



ఏడాది దిగుబడులు బాగా తగ్గాయి. కరోనా తర్వాత రైతు పరిస్థితి బాగోలేదు. పంట చేతికొచ్చే సమయానికి తుఫాన్ రూపంలో నష్టపోవాల్సి వస్తుంది. ప్రస్తుతం మల్లెకు ధరలు ఉన్న దిగుబడి లేదు. పెట్టిన పెట్టుబడులు కూడా రావు. ఎకరానికి 2కేజీ లదిగుబడి వస్తుంది. పూలు కోసేందుకు కూలి వారికే సగం పైగానే ఇవ్వాల్సి వస్తుంది.

పోలీసు కాల్పుల్లో రైతు మృతిపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రైతాంగ పోరాటంలో పంజాబ్‌లో జరిగిన పోలీస్ కాల్పుల్లో ఈ నెల 21న మృతిచెందిన యువ రైతు శుభకరణ్ సింగ్ మృతిచెందడాన్ని నిరసిస్తూ మండలంలోని షేర్ మహమ్మద్‌పేట గ్రామంలో గురువారం జగ్గయ్యపేట వెళ్లే రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు ఉద్యమానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటం తీవ్రస్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో పంజాబ్‌లో పోలీస్ కాల్పుల్లో శుభకరణ్ సింగ్ మతిచెందడం బాధాకరమన్నారు. యువ రైతు మరణించడానికి ముందు 70 సంవత్సరాల మరో రైతు గుండెపోటుతో మరణించారని తెలిపారు. లక్షలాది మంది రైతులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఆరు మాసాల వరకు అన్ని విధాల పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తామని, కేసులు ఎత్తివేస్తామని చేసిన అనేక హామీలను ఉల్లంఘించిందన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మార్తి నాగేశ్వరరావు, సంపసాల లింగయ్య, మెట్టెల వీరస్వామి, ఎస్ సముద్ర రావు, ఎస్ కొండ, సిపిఎం నాయకులు కె.లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, కోటా రవికుమార్, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


జగ్గయ్యపేటలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు



మానసిక వికాసానికి క్రీడలు దోహదం : సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో సర్దార్ శ్రీ సామినేని విశ్వనాథం, పద్మావతి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ గత 13 రోజుల నుండి జరుగుతున్న నేపథ్యంలో గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ జరిగింది. విజేతలకు రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని, క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని, విద్యతోపాటు అన్ని క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలని, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి విజేతలకు షీల్డ్స్, మెడల్స్ అందజేశారు.

సిఎంఎలో మోడరన్‌కు జాతీయ స్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గురువారం ప్రకటించిన డిసెంబరు 2023 సిఎంఎ (ఐసిడబ్ల్యుఎ) ఇంటర్, ఫైనల్ పరీక్షా ఫలితాలలో నగరంలోని మోడరన్ అకాడమి విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారని సంస్థ చైర్మన్ సుంకర పాపారావు తెలిపారు. మొగల్‌రాజపురంలోని మోడరన్ అకాడమీలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లేపల్లి సాయిలక్ష్మీ స్నేహలత సిఎంఎ ఫైనల్‌లో జాతీయ స్థాయిలో 38వ ర్యాంకు, ఒంటెద్దు లోకనాథేశ్వరరెడ్డి 48వ ర్యాంకు, గుళ్లతోటి అజయ్ సిఎంఎ ఇంటర్‌లో 42వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. మోడరన్ అకాడమి అనుబంధ సంస్థ అయిన అన్నపూర్ణ మెమోరియల్ మోడరన్ డిగ్రీ కళాశాలలో బికాం చదువుతూ సిఎంఎ కోర్సు పూర్తి చేసుకున్నారని తెలిపారు. సిఎంఎ ఇంటర్ విభాగంలో పరీక్షకు హాజరైన మోడరన్ అకాడమి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.


అజయ్


స్నేహలత


లోకంటేశ్వరరెడ్డి

నేడు రామలింగేశ్వరస్వామి రథోత్సవం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో శ్రీ సుఖశామలాంబా సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం ఆలయ ఈవో గంగాధర్, ఆలయ అనువంశిక ధర్మకర్త మురళి రాఘవ కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుఖ శ్యామలాంబ అమ్మవారికి పార్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. కళావేదికపై చిన్నారుల కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నందిగామకు తలమాలికమైన 25 అడుగుల నూతన పెద్ద రథంపై 33 ప్రమాదగణాలు దేవతామూర్తులతో సర్వాంగ సుందరంగా తయారైన పెద్దరథం విద్యుత్ దీప కాంతుల నడుమ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ సుఖశామలాంబా సమేత రామలింగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గంగాధర్ తెలిపారు.

ఖోఖో పోటీల్లో మిక్ విద్యార్థులు విజయం

ప్రజాశక్తి-కంచికచర్ల

వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో గత మూడు రోజులుగా జరిగిన కేఎల్ మెమోరియల్ ఆటల పోటీలలో స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఖోఖో జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి వంశీ కిరణ్ తెలిపారు. కే నాగరాజు, నవీన్ కష్ణ, కష్ణారావులు విశేష ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కారకులయ్యారని కళాశాల పిడి నిమ్మగడ్డ శౌరయ్య తెలిపారు. ఈ జట్టు గతంలో సైతం ఎన్నో విజయాలు సాధించిందని, నవీన్ కష్ణ, కష్ణారావులు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విజయాలు సాధించినట్లు పిడి తెలిపారు. గురువారం కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న ఖోఖో జట్టును మేనేజ్మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి వంశీ కిరణ్, పిడి నిమ్మగడ్డ శౌరయ్య, అధ్యాపకులు అభినందించారు.



విద్యార్థులకు నైపుణ్య శిక్షణ


ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులలో నైపుణ్యతను పెంపొందించేందుకు ప్రముఖ డిజిటల్ సంస్థ సర్వీస్ నౌసంస్థ విద్యార్థులకు నైపుణ్యతా తరగతులను అందించనుందని సంస్థ రీజనల్ ఇన్‌చార్జి కె.చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంధించి ఏపిసిటీఈ సంస్థతో అవగాహనా ఒప్పందం కూడా కుదుర్చుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తొలి దశలో పది వేల మంది విద్యార్థులకు శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రానున్న మూడేళ్లలో 25వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలను సిద్ధంచేసినట్లు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు కావాల్సిన స్కిల్స్‌ను పెంపిందించడంతో పాటు వారికి అనువైన విధంగా ఉపాధి కల్పించే దిశగా ఈ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు.

ఫిట్జీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: జెఇఇ మెయిన్స్ సెషన్-1 ఫలితాలలో ఫిట్జీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి అత్యధిక మార్కులు సాధించారని ఫిట్జీ సెంటర్ ప్రతినిధి కె.కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన వివరాలు తెలిపారు. ప్రీమియర్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ ఫిట్జీ విద్యార్థులు 8 మంది 100 ఎన్టీఎ స్కోరు సాధించారని తెలిపారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు ఫిట్జీ లాంగ్ టర్మ్ క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్ నుండి, ముగ్గురు విద్యార్థులు నాన్ క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్ నుండి అత్యుత్తమ స్కోరు సాధించారని తెలిపారు. ఏడుగురు ఫిట్జీ దీర్ఘకాలిక క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థులు అత్యధిక స్కోరు సాధించినట్లు తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు

నందిగామ: ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేవారు. నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణ్‌రావు బహుమతులు అందజేసి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు ఏప్రిల్ నుంచి జరుగుతున్న పబ్లిక్ పరీక్షలలో అధిక మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల డైరెక్టర్ అమర్నేని కార్తీక్, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గోపినాయక్, నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ లక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి కుమార్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

మండల సమావేశానికి అధికారుల గైర్హాజరు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యేందుకు మొగ్గు చూపినట్లు కనబడటం లేదు. మండల పరిషత్ అభివద్ధి అధికారి ఆశీర్వాదం తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్, ఇరిగేషన్, సోషల్ వెల్ఫేర్, హార్టికల్చర్, సర్వ శిక్ష అభియాన్, సెరికల్చర్, సహకార శాఖ, అటవీశాఖ, ఎక్సైజ్ శాఖ, వెటర్నరీ డాక్టర్ సర్వసభ్య సమావేశానికి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గైర్హాజరైనట్లు, ఈ శాఖల అధికారులు గైర్హాజరు పట్ల ఎంపీపీ రామినేని దేవి ప్రవీణ్య వీరస్వామి నాయుడు, జడ్పిటిసి సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ప్రజాప్రతినిధులు సైతం సర్వసభ్య సమావేశ కార్యక్రమానికి హాజరైనందుకు ఆసక్తి చూపినట్టుగా కనబడటం లేదు. దీంతో సర్వసభ్య సమావేశ మందిరం వెలవెలపోయింది.

నేడు తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ల ప్రారంభం


జల్లు స్నానాలకు నీటిని విడుదల చేస్తున్న ఇఒ రమేష్‌నాయుడు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళ ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. 27వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె.రమేష్ నాయుడు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం అఖండ జ్యోతి స్థాపన, హోమగుండ ప్రజ్వలన, దీక్షా స్వాములు తిరముడి సమర్పణలు, రాత్రికి శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. శనివారం జల బిందెల ఉత్సవం, ఆదివారం ఉదయ పొంగళ్లు, అంక సేవ, సోమవారం దీవెన బండారు, మంగళవారం పూర్ణహుతి కార్యక్రమాలతో పెద్ద తిరునాళ్ళ ముగుస్తాయి. గురువారం కార్యనిర్వహణాధికారి రమేష్‌నాయుడు, చైర్మన్ శ్రీనివాసరావు, ఈఈ వైకుంఠ రావు, ఎఇ రాజు, ధర్మకర్తలు కళ్యాణ మండపం, జల్లు స్నానాలు, షవర్ బాత్‌లు, ప్రత్యేక కేశ ఖండన శాల, అన్నదానం, ఇరుముడి సమర్పణ వంటి పనులను పర్యవేక్షించారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి దీక్షా స్వాములు, యాత్రికులు ఆలయం వద్దకు చేరుకున్నారు.

సంజయ్‌కు నివాళి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలంలోని లింగాలపాడు గ్రామానికి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వెలగా సత్యనారాయణ కుమారుడు సంజయ్ కృష్ణ (9) అనారోగ్యంతో మృతిచెందడంతో గురువారం భౌతికకాయాన్ని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.